* పర్చా దుర్గాప్రసాదరావు *

# కదిలిన పునాదులు!

★

భారత దేశంలో యెక్కడా జరగని పరిణామం యిక్కడ జరుగుతోంది — తెలంగాణాలో. దేశానికంతకీ వెనకపడ్డ ప్రాంతం యిదే; ముందుకు నడుస్తోందీయిదే.

అమెరికన్ పత్రిక Life, సోవియట్ పత్రిక New Times, ఒకటి తరవాత వొకటి తిప్పేసి సిగరెట్టు పీల్చాడు రమణరావు.

రమణరావు "గెలుపుమనదే" అనే జాడ్యానికి లొంగిన దీర్ఘరోగి.

"గెలుపు నైజాందే" అంటూ నిరాశపడే దేశభక్తులూ "గెలుపు నైజాందే" అంటో కాశింరజ్వీ వెంట తిరిగే దేశద్రోహులూ, సుబ్బారావులూ, సీతారామయ్యలూ రమణరావును తమవైపు తిప్పుకోవాలని చూశారు.

"ఒరేయ్! రమణ్! నీకు తుపాకీ పట్టడం చాతకాదు. కొండల్లో ఉండడంరాదు. గుండు దెబ్బలకు తాళుకోవడంచాతకాదు. యెందుకీ చింత? పోతే కాందిశీకుడుగా యూనియన్ ప్రాంతానికి పారిపోయి పెళ్లాంమెళ్లో పుస్తెలమ్ముకుని కొన్ని నెల్లు బ్రతికి ఆతరవాత కృష్ణలోపడి చావాలి. లేదా గొరిల్లాల వెంట తెలంగాణా కొండల్లో భయానక జీవితం గడుపుతో యేపామో మింగితే పడిపోవాలి. "గెలుపు మనదనే" వా వేరే ఆల్టర్నేటివ్ లేదు. ఎందుకిమూర్ఖం? హైద్రాబాద్ నగరం, మేడలూ Grand Hotel, పారమౌంట్, ప్లాజా థియేటర్లూ, "నజర్" అనే ఉరుదూ కవితో తాగుతో తిరగడాలూ వదిలేసి యిదేంఖర్మ?" అన్నాడు సుబ్బారావు.

## • ప్రస్తుత చరిత్ర •

వాడి కుచ్చుల ఉచ్చులో రమణ్ పడిపోతాడని నేననుకోలేదు. కాని బాధల్ని భరించగలడా? అని ఆలోచించాను.

యూనియన్ ప్రాంతాల్లో యెవడూ గంజెనా పోయడు. ఏ వుద్యోగమూ లభించదు. వుంటానికీ యిల్లు కావాలంటే మోయలేనంత అద్దె.

యీ కల్లోలంలో రమణ్ మాట కొన్ని నెలలదాకా వినిపించలేదు. మేమంతా జైళ్లకు వెళ్లాం కొన్నాళ్లకు వచ్చేశాం. వచ్చేశాక మేమూ పై రెండుమార్గాల్లో యేదో ఒకటి వెతుక్కోవలసి వచ్చింది. కాందిశీకత్వమా? రహస్య జీవనమా?

మా మొండిఘటం రహస్య జీవనం వైపు నడిచింది. వరంగల్లు పల్లెల్లో, అడవుల్లో, కొండల్లో రోజులు నడుస్తున్నాయి.

మధ్యయుగాల దోపిడితో బొర్రలుపెంచిన జాగీర్దార్లు, జమీందార్లు, షావుకార్లు, బ్రాహ్మణులూ, మతకర్తలూ, దొంగ పండితులూ వీళ్లతో తెలంగాణా పేదలు; యువకులు, మధ్యతరగతి ప్రజలు నుసినుసి అయిన రోజుల్లో నాజీవితంవ్యక్తిత్వాన్ని పొందింది.

లక్షా యాభై వేల యెకరాల భూమికి ఒక్కడే ప్రభువు! అంత చోటులో నివాసంవున్న వేల జనం వాడి బానిసలు. పైగా జాగీర్లు. వాళ్లకి సివిల్ క్రిమినల్ అధికారాలు జాగీర్లు తమస్వంత కోర్టులలో విచారించి యెవణ్నయినా హింసించవచ్చు. జాగీర్దార్ల స్వంత పోలీసు యేదిపడితే అది చేయవచ్చు. ఇంగ్లీషు పరిపాలన నాడుకూడా భారత దేశంలో జాగీరుదార్లకు ఇలాంటి అధికారాలు లేవు. కాని నైజాంలో ఇవన్నీ చిరకాలం నించి సాగుతున్నాయి.

వెట్టిచాకిరీ చేయించుకోని ఉద్యోగి, దొర, కరణం లేనే లేడు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు అంటూ బహిరంగంగా రంగంలోకి వచ్చింది ఈ రెండుమూడేళ్ల నించే. అంతకుముందు అన్నీ నిషేధమే. ఇప్పుడు మళ్లీ నిర్బంధాలు! ప్రజోద్యమాలు అనేకసార్లు తునిగిపోయి మళ్లీ మళ్లీ మొలిచినై.

రజస్వలానంతరం వివాహం చేయడానికి ఇవాళ టిదాకా నైజాంలో సాహసించిన గౌరవ కుటుంబం లేదుకదా? అస్పృశ్యత పిశాచంలా భయానకంగా వ్యాపించి వుంది.

అభివృద్ధి భావాలుగల కొడుకుల్ని తండ్రులు అధః పాతాళానికి తొక్కారు.

గతాన్ని జ్ఞాపకం తెచ్చుకుంటే నైజాంలో ద్రోహులకి తప్పితే మంచాడికి బ్రతుకే లేదు, ప్రజాస్వామిక రాజకీయ పక్షాలకి నివాసంలేదు. కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు ప్రతివాడూ ప్రభుత్వ దౌర్జన్యానికి గురి కావలసిందే. కవికీ, గాయకుడికీ సైతం నిర్బంధం తప్పదు.

నైజాం పిశాచానికి పూజలు చేసి రక్తం తాగించి మూల్గులు తినిపించే దొంగలు నైజాం ప్రజల్ని పీల్చుకున్నారు. ఈరెడ్డి దొరలు, ఈకరణాలు మనుష్య మాత్రుణ్ణల్లా తిన్నారు. మేడలు, దేవిడీలు, దివాణాలు, గడీలు ప్యాలెసులు, బంగాళాలు, కోఠీలు కట్టించుకున్నారు.

పదిహేను 'ఆగస్టు 47' హైద్రాబాదు ప్రజలపాలిటి దివ్యదినం. నైజాం పిశాచం మీద సవాల్ చేసింది జనం. మూడురంగుల జండా కింగ్ కోఠీ వైపునడుస్తుంటే యెర్రజండాలు దివాణాలమీదికీ, గడీలమీదికీ కదిలాయి.

లక్షాయాభైవేల యెకరాల జమీందారు కింగ్ కోఠీ నీడలో కూచున్నాడు. హైద్రాబాదులో భూమంతా జనం పంచుకున్నారు.

ఒరే! విసునూరి దొరా! ఇప్పుడురా! నీవూరికిరా! నీ ఇల్లు లేదు, భూమీ లేదు.

జన్నారెడ్డీ, యేదీ నీ భూమి?

దివాణాలు వాలి పోయినై. బంగాళాలు కూలిపోయినై. మధ్యయుగాల దోపిడీకి 'సింబల్'గా నిలబడివున్న యేవస్తువూ మిగలదు; మిగల్లేదు. ఆమధ్యే కింగ్ కోఠీ గోడ ఒకమూల పేలిందికూడా.

(మిగతా 80వ పేజీలో)

మానవుల కళ్ళముందే తన ప్రాణ కాంతితో ఎన్ని అద్భుతాలు సృష్టిస్తాడో! కాని, మానవులకు సూర్యరశ్మికూడా కరువైపోయిందికదా!

ఒకనాటికి మనందరికోసం సూర్యకాంతి ప్రసరిస్తుంది! అతని వెచ్చని కాంతి కౌగిలిలో మనమంతా సుఖంగా ఓలలాడుతాం ఇది గ్రహిస్తే ఎంత ధైర్యం ఉప్పొంగుతుంది! కాని, ఒక చిన్న ప్రశ్న వేసుకుంటున్నాను. సూర్యకాంతి ఎప్పటికయినా మామీద ప్రసరిస్తుందా?

మా గది ఉత్తర ముఖంగా వుంది. ఎప్పుడో ఒకప్పుడు, అదృష్టం పడితే మాకు సూర్యాస్తమయ సౌందర్యం కన్పిస్తుంది. ఒహ్హో! తాతా! మరొకసారి సూర్యోదయాన్ని దర్శించగలిగితేనా!

---

(62వ పేజీ తరువాయి)

భూష: ఫోటో తీయలేకపోతే ఈ వెధవ కట్టె యెందుకు?

[కెమేరా లాక్కుంటాడు. ఫోటోగ్రాఫరు పరుగెత్తిపోతాడు.]

రామ: నడవండి. బైటకుపోదాం.

లచ్చ: మన్ని పిల్చి చంపేస్తున్నారు.

కిష్టప్ప: మనం సమ్మెచేద్దాం.

భూష: నడవండి

[గుమ్మంలో సార్జంటు నిలబడి రివాల్వరు గురిపెట్టి రామయ్యను కాలుస్తాడు. భూషయ్య చేతిలోని కెమేరా విసురుతాడు. సార్జంటు చేతిలోని రివాల్వరు పడిపోతుంది.]

రామ: (పడిపోతూ) చంపేశారు

[మిగిలిన కార్మికులు సార్జంటును పడగొట్టి నడిచిపోతారు]

భూష: మనవాళ్ళను తీసుకుపోదాం

[నలుగురు కూలీలు రామయ్యను, మాణిక్యాన్ని ఎత్తుకొని వెళ్ళిపోతారు.]

లచ్చ: నడవండి! సమ్మె.

భూష: తలుపులు పగులగొట్టండి

[కార్మికులంతా వుద్రేకంతో పోతారు. సార్జంటు నెమ్మదిగా లేచి రివాల్వరు తీసుకుంటాడు.]

(67 వ పేజీ తరువాయి)

రమణారావూ నేనూ ఒక వరంగల్లు పల్లెపక్కగా కలిశాము. ఆ ప్రణయకవిగుండెనిండా ప్రళయం వుంది. రమణ్ నేనూ కొన్నాళ్ళు విశ్రాంతికి యూనియన్ ప్రాంతాలకు వచ్చాం.

ఈ మధ్య నూజివీడు వెళితే మాకు పెద్దపెద్ద యెత్తైన రాజభవనాలు కనపడ్డాయి. ఇవన్నీ యింకా యూనియన్ ప్రాంతాల్లో వున్నాయేం?

"భారతప్రజ సోషలిజం సోషలిజం అంటోంది. ఆ సోషలిజం తెలంగాణా పల్లెల్లో పసిపిల్లమాదిరి పెరుగుతోంది."

అంటున్నాడు రమణ్